4

# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 8 జనవరి 2026 | ■ 12 పేజీలు




## పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి


■ సాదా బైనామా పరిష్కారానికే ప్రాధాన్యం ■ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దు

■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ■ కలెక్టరేట్‌లో హైలెవల్ రివ్యూ

# మార్లవాయికి.. పర్యాటక శోభ..!

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రయత్నం ఫలించింది. రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఇచ్చిన మాటను నిలుపుకున్నారు. రెండు నెలల క్రితం మార్లవాయి గ్రామాన్ని సందర్శించి అక్కడే బస చేసి గ్రామంలోని ఆదివాసీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మార్లవాయిని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకొంటానని మాటిచ్చిన మంత్రి తన మాటను నిలబెట్టుకొన్నారు. గిరిజన వారసత్వ పరిరక్షణ కోసం రూ. 91 లక్షలు మంజూరు చేశారు. మంజూరు పత్రాలను బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేకత కలిగిన మార్లవాయి గ్రామం పర్యాటక శోభను సంతరించుకోబోతుంది. నిజాం పాలకులతో సాయుధ పోరాటం చేసిన కొమ్రంభీం వీరమరణం తరువాత నిజాం ప్రభుత్వం గిరిజనుల స్థితిగతులపై లోతుగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని లండన్‌కు చెందిన మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హేమండార్ఫ్‌ను జిల్లాకు పంపించింది. జిల్లాకు వచ్చిన డార్ఫ్ దంపతులు మార్లవాయి గ్రామంలోనే స్థిర నివాసం ఏర్పాటు చేసుకోని ఇక్కడ నెలకొని ఉన్న పరిస్థితులపై అధ్యనం చేసారు. మార్లవాయి గ్రామాన్ని చైతన్య కేంద్రంగా మార్చారు. అడవి బిడ్డలకు అక్షరాలు నేర్పించేందుకు బడిని ఏర్పాటు చేసి, వారి కష్టాసుఖాల్లో భాగస్వాములయ్యారు. అడవి బిడ్డల గుండెల్లో వారు గూడు కట్టుకున్నారు.



10



■ ఫలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రయత్నం

■ గిరిజన వారసత్వ పరిరక్షణ కోసం రూ. 91లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం

■ ఎమ్మెల్యేకు మంజూరు ఉత్తర్వులు అందజేసిన మంత్రి జూపల్లి

■ మార్లవాయిని సందర్శించి ఇచ్చిన మామీని నిలబెట్టుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

■ మంత్రి జూపల్లి కృష్ణా రావుకు కృతజ్ఞలు తెలిపిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

## గంగాపూర్ జాతరకు పటిష్ట భద్రతా



2

■ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు...

■ సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

■ జాతరను జయప్రదం చేయాలని విజ్ఞప్తి

■ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీత నితికా పంత్

## పోష్ చట్టంపై అవగాహన ఉండాలి




12

■ మహిళల సంక్షేమం కోసమే పోష్ చట్టం..

■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

■ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి

■ కొత్త బస్సు సర్వీసు ప్రారంభం

■ శ్మశాన వాటికలకు భూమిపూజ

■ అధికారులతో కలిసి పనులు పర్యక్షించిన మంత్రి

■ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రభాత సమాచారం, మందమర్రి, చెన్నూర్

మంచిర్యాల జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ కుమార్ దీపక్, ఉన్నతాధికారులతో కలిసి ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లో రూ.15 లక్షల డీఎంఎఫ్టీ నిధులతో శ్మశాన వాటికల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అటు హిందూ, ఇటు క్రిస్టియన్ మతాల వారి కోసం ప్రత్యేకంగా వీటిని నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మందమర్రి రామకృష్ణాపూర్ - మంచిర్యాల మధ్య నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, డీసీపీ భాస్కర్ తదితర అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.



3

## సోయా కొనుగోలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

■ రైతుల సమస్యలపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు..!

■ సమస్యలను పట్టించుకోని స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే

■ బంద్ విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు

■ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

12



రైతు సమస్యల ముందు ఎలాంటి పదవులు ముఖ్యం కాదని, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ రైతుల పక్షన అసెంబ్లీలో నిలదీయాల్సింది పోయి పదవులను అనుభవించడం సిగ్గుచేటని మంత్రి జోగు రామన్న మండిపడ్డారు. జిల్లాలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆదిలాబాద్ బంద్ విజయవంతమైందన్నారు. బంద్‌కు మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కోర్టుకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలి




- నిందితులు కోర్టుకు హాజరయ్యేలా పర్యవేక్షించాలి
- ప్రతి ఒక్క కేసుపై సీఐ పర్యవేక్షణ ఉండాలి
- కోర్టుకు హాజరు కాని నిందితులకు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలి
- జిల్లా స్థాయి కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన ప్రతి ఒక్క కేసులో నిందితులు కోర్టుకు హాజరు అయ్యేవిధంగా సమన్లను జారీ చేయాలన్నారు. కోర్టుకు హాజరు కాని వారిపై తగు చర్యలను తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ప్రతి ఒక్క కేసులో నిందితులు కోర్టుకు హాజరు అయ్యేవిధంగా సమన్లను జారీ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిందితులు తప్పించుకోవడానికి లేకుండా చూడాలన్నారు. కోర్టుకు హాజరు కాని వారిపై ఎన్ బి డబ్ల్యూలను తీసుకొని తగిన చర్యలను చేపట్టాలన్నారు. కోర్టుకు సమర్పించే షూరిటీలలో నకిలీవి ఉండేలా ఉంటే, డబ్బులకు అమ్ముడుపోయేలా ఉండే వాటిపై సరైన పర్యవేక్షణ ఉండాలి. ప్రతి వారం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ అధికారి చే సమావేశం ఏర్పాటు చేసి వారం రోజులలో జరిగిన కేసుల దర్యాప్తు పురోగతిపై పూర్తి క్షణ్ణంగా పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో వారిగా జరుగుతున్న ప్రతి ఒక్క కేసుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ అధికారులకు నగదు రివార్డులను, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కోర్టుల నందు నేరస్తులకు శిక్షలు పడుతూ ఉన్న సందర్భంలో సమాజం సన్మార్గం వైపు ప్రయాణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కోర్టుల నందు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని సూచించారు. సమాజంలో నేరాల శాతంతో పాటు శిక్షల శాతం పెరుగుతూ ఉన్నప్పుడు నేరస్తులు నేరాలను చేయడానికి జంకుతారని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారం సక్రమంగా విధులు నిర్వహించినప్పుడు, నేరస్తులకు శిక్షలు పడి నేరాలు తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఛార్జ్ షీట్ దాఖలు చేసే సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా సమర్పించాలి. లోక్ అదాలత్ నందు రాజీ పడే కేసులను కోర్టు ద్వారా పరిష్కరించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, అడ్మిన్ ఏఎస్పి పి మౌనిక, అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, జిల్లా సీఐలు, ఎస్ఐలు, కోర్టు డ్యూటీ అధికారులు, లైసెన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గంగాపూర్ జాతరకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు
- పోలీసు అధికారులు సమన్వయంతో పని చేయాలి
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

గంగపూర్ జాతరకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం రెబ్బెన మండలంలోని గంగాపూర్ దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయా ప్రాంగణం, పరిసర ప్రాంతాలను సందర్శించి జాతరను సాఫీగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను ఆరా తీశారు. గుంపుల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవలు, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలు, సున్నిత ప్రాంతాలలో



తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీతో పాటు ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని.. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. పోలీసులకు సహకరించాలని, శాంతియుత వాతావరణంలో జాతరను జరుపుకోవాలన్నారు. అదే విధంగా సూచనలను పాటించడం ద్వారా జాతర విజయవంతానికి తోడ్పడాలని కోరారు. ఎస్పీ వెంట టాస్క్ ఫోర్స్ సీఐ సతీష్, రెబ్బెన సీఐ సంజయ్, ఎస్సై వెంకటకృష్ణ, నిర్వాహకులు ఉన్నారు.



## ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి


**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను బుధవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేసినప్పటికీ కళాశాలకు ఆ పేరుతో బోర్డు ఏర్పాటు చేయలేదని.. కళాశాల వెబ్ సైట్‌లోను కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు నమోదు చేయాలని కోరారు. దీంతోపాటు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరడంతో పాటు నియోజకవర్గంలోని సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేశారు.

## చేప్రాలకు మహాపాదయాత్ర

**బెజ్జూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రం నుండి చెప్రాల మహా పాదయాత్ర ఈనెల జనవరి 17 శనివారం 18 ఆదివారాలలో నిర్వహించబడునని కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం బెజ్జూర్ నుండి మహారాష్ట్రలోని చప్రాలకు పాదయాత్రగా బయలుదేరి శనివారం సాయంత్రం చేరుకుంటారు. ఆదివారం తెల్లవారుజామున గంగ నీటితో అభిషేకం, మహా పాదపూజ,పల్లకి శోభాయాత్ర, ప్రత్యేక పూజా కార్యక్రమం హారతి, అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కావున భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## డబ్బులు తీసుకొని చెల్లించని చిట్ ఫండ్ సంస్థలపై ఫిర్యాదుల స్వీకరణ

**ఆదిలాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ చంద్రశేఖర్**

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కనకదుర్గ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యుల వద్ద డబ్బులు తీసుకొని చెల్లించని చిట్ ఫండ్ సంస్థలపై ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని ఆదిలాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ సోగ్గాల చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ కమిషనర్, ఆదిలాబాద్ జిల్లా రిజిస్ట్రార్ జి. ప్రసూన ఆదేశాల మేరకు ఫిర్యాదులు తీసుకుంటున్నామని, సంబంధిత ఆధారాలతో ఆదిలాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

రైతులు బ్యాంకులు అందించే పథకాలు, రాయితీలు ఉపయోగించుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ అన్నారు. బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో, పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘంతో, బ్యాంకు, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం రామ్ గోపాల్ మాట్లాడుతూ, రైతుల అభివృద్ధికి సహకారం అందించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతులందరూ బ్యాంకులకు వెళ్లి తమకు ప్రభుత్వాలు అందించే ఆర్థిక సంబంధ పథకాలు, రాయితీ పథకాలు, ఇతర పథకాల గురించి వివరాలు




అడగాలన్నారు. బ్యాంక్ అధికారులు సైతం క్షేత్రస్థాయిలో గ్రామాల్లో రైతులకు ప్రభుత్వ పథకాలు, రుణాలపై అవగాహన కల్పిస్తున్నారని వివరించారు. రైతులు ముందుకు వచ్చి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, టిజిబి ప్రాంతీయ మేనేజరు నవీన్ కుమార్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, టిజిబి మేనేజర్ విలాస్, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఉత్సవాల నిర్వహణలో అభిప్రాయాలు, సలహాలు అందించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ ఉత్సవాల నిర్వహణలో జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలను కోరారు. ఈ నెల 19 తేదీ నుంచి 23 వ తేదీ వరకు నిర్వహించనున్న నిర్మల్ ఉత్సవాల నిర్వహణ కోసం ప్రజలు, తాము కేటాయించిన క్యూ ఆర్ కోడ్ ను ఉపయోగించి, తమ అమూల్యమైన సలహాలు, అభిప్రాయాలు, సూచనలు అందించాలని తెలిపారు. ప్రజల సూచనల ద్వారా నిర్మల్ ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం ద్వారా నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోగలుగుతామని కలెక్టర్ తెలిపారు.









# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి
- కొత్త బస్సు సర్వీసు ప్రారంభం
- శ్మశాన వాటికలకు భూమిపూజ
- కలెక్టర్, డీసీపీ, ఆర్టీసీ అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పర్యక్షించిన మంత్రి
- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ప్రజల అవసరాల మేరకు సౌకర్యాలు కల్పించి జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల కార్యచరణను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, మందమర్రి తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, ఆర్.టి.సి. డి.ఎం. లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మందమర్రి ప్రాంత ప్రజల సౌకర్యార్థం మందమర్రి పట్టణంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్యాచరణ ప్రారంభించడం జరిగిందని, బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ మందమర్రి ప్రాంతంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ మంజూరు చేయడం జరిగిందని, 2, 3 నెలలలో ప్రారంభించి సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. మందమర్రి నుండి హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, చెన్నూర్ నుండి హైదరాబాద్ కు అన్ని గ్రామాలను అనుసంధానం చేస్తూ 4 బస్సులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ నుండి కాటారం, కాళేశ్వరం వరకు ప్రజల సౌకర్యార్థం బస్సుల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొంది పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల సమయానికి ఇబ్బందులు లేకుండా బస్సుల రవాణాకు సహకరించాలని తెలిపారు. ఆర్థిక అభివృద్ధికి దాదాపు 20వేల కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణ సదుపాయాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లో 15 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘ నిధులతో క్రిస్టియన్ స్మశాన వాటిక లో అంతర్గత రహదారి నిర్మాణం, వేచి ఉండు గది/ డ్రెస్సింగ్ రూమ్, ఫెన్సింగ్ ఇతర పనులకు క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజుతో కలిసి శంకుస్థాపన చేశారు. సింగరేణి సిఎండి ద్వారా మంజూరు చేసుకుని 15 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు.. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి ఉన్నట్లయితే నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పటిష్టమైన లైటింగ్ వ్యవస్థ కొరకు 40 లక్షల రూపాయల వ్యయంతో నూతన టవర్ వగన్ వెహికల్ ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లైటింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిరోజు పర్యవేక్షంచాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సౌర విద్యుత్ లైట్లను గ్రామాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ క్రమంలో ఇప్పటివరకు 30 లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రామకృష్ణాపూర్ ప్రాంతం కొరకు 3 మంజూరు అయ్యాయని తెలిపారు. మున్సిపల్ పరిధిలో లే అవుట్లను సక్రమంగా చేపట్టి రహదారులు, మురుగు కాలువలు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నివాసానికి నిరంతరాయంగా తాగునీటిని అందించేందుకు క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ పథకం క్రింద 40 కోట్ల రూపాయలతో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు పనులు చేపట్టడం జరిగిందని, 4 నెలలలో పనులు పూర్తిచేసి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రామకృష్ణాపూర్ ప్రాంతంలోని ఠాగూర్ స్టేడియంలో కాకా వెంకటస్వామి మెమోరియల్ చేపట్టిన టి-20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2 సంవత్సరాల క్రితం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. 17వ తేదీన హైదరాబాద్ లోని జింఖానా మైదానంలో తుది పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తితో పోటీలలో పాల్గొని క్రీడాకారులకు ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ అథరిటీ ఆధ్వర్యంలో స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో స్టేడియం నిర్వహణకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమయంలో ప్రజలలో శారీరక శ్రమ తగ్గిందని, తద్వారా అనారోగ్యాలకు గురవుతున్నారని, అంటు వ్యాధులను తట్టుకునే శక్తిని కోల్పోతున్నారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, రక్తపోటులకు గురై చిన్న పనులకు అలసిపోతున్నారని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో గల ఆర్‌ఆర్‌నగర్‌లో 50 లక్షల రూపాయల 15వ పట్టణ ప్రగతి ఆర్థిక సంఘం నిధులతో హిందూ శ్మశాన వాటిక, అంతర్గత రహదారి నిర్మాణం, వెయిటింగ్ హాల్/డ్రెస్సింగ్ రూమ్ పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి మనిషి మరణించిన తర్వాత గౌరవంగా పంపించేందుకు స్మశాన వాటిక అవసరమని, ఈ క్రమంలో ప్రజల సౌకర్యార్థం 50 లక్షల రూపాయల వ్యయంతో హిందూ శ్మశాన వాటిక ఏర్పాటు చేయడం జరుగుతుందని, అవసరం మేరకు 20, 30 లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్మశాన వాటికలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లైటింగ్, అంతర్గత రహదారులు, ఇతర అవసరాలను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేసిన హిందూ స్మశాన వాటిక పనులను 2 నెలలలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో 108, 102
# అంబులెన్స్ మెరుగైన సేవలు

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 మరియు 102 అంబులెన్స్ సేవలను రాష్ట్ర స్థాయి హెచ్‌ఆర్ హెడ్ కిరణ్ కిషోర్, శ్రీరవీంద్ర పరిశీలించారు. బుధవారం నిర్మల్‌లో తనిఖీలో తనిఖీలు నిర్వహించారు. నిరప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, ఈఎంఈ లింగాచారి ద్వారా సేవలు అడిగి తెలుసుకున్నారు. అంబులెన్స్ కార్యకలాపాలు, సిబ్బంది పనితీరు, ప్రీ-హాస్పిటల్ కేర్ సేవల అమలును వారు సమీక్షంచారు. అందిస్తున్న సేవల పట్ల కిరణ్ కిషోర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఇంకా ఎక్కువ మందికి వేగంగా సేవలు అందేలా ట్రిప్స్ సంఖ్యను పెంచాలని, ప్రీ-హాస్పిటల్ కేర్‌ను మరింత మెరుగుపర్చాలని సిబ్బందికి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో లబ్ధిదారులకు సమయానికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.




# వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలి



**ఇంద్రవెల్లి, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని మోటార్ వెహికల్ సీనియర్ ఇన్స్పెక్టర్ అశ్వంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని క్రిసెంట్ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నియమ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గమ్య స్థానాలకు సురక్షతంగా చేరాలంటే ప్రతి ఒక్క వాహన దారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని అన్నారు.పిల్లలు వాహనాలను నడపడం చట్ట రీత్యా నేరమన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు హెల్మెట్లు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవీందర్, ఫైమా సుల్తానా, ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం, రంజిత్ కుమార్, ప్రిన్సిపాల్ రుక్మాజీ, అధ్యాపకులు రవీందర్, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలి




**నార్నూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
పంచాయతీ అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలని సర్పంచ్ బానోత్ కావేరి అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. వార్డుల వారీగా సమస్యలు వార్డు సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పలు అభివృద్ధి పనులపై తీర్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని వార్డులలో సమస్యలు దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేద్దామని సూచించారు. వార్డులలో ప్రజలు ఇబ్బంది పడకుండా సమస్యలు పరిష్కరిద్దామన్నారు. సమావేశంలో ఉపసర్పంచ్ మహ్మద్ ఖురేషి, పంచాయతీ కార్యదర్శి మోతిరామ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు
# విద్యార్థుల ఎంపిక

**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో శుక్రవారం జోనల్ స్థాయి నెట్బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి స్థానం ఆసిఫాబాద్ జిల్లా, రెండవ స్థానం అదిలాబాద్ జిల్లా, మూడవ స్థానం మంచిర్యాల జిల్లా గెలుచు కున్నాయి.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఉమ్మడి జిల్లా నుంచి 12 మంది బాలురు, 12 మంది బాలికలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీల్లో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో నెట్బాల్ జిల్లా అధ్యక్షుడు అలీ బిన్ అహ్మద్, జిల్లా సెక్రటరీ వెంకటేశం, కళాశాల ప్రిన్సిపాల్ దుర్గం మహేశ్వర్, మల్లేష్, శ్రీవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతి, పి.డి. అఖిల్, పి.డి. అజయ్, యోగి, అంకిలా, కవిత, ప్రణీత్ పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి





- పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దు
- ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి
- రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులను పరిశీలించాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

రెవెన్యూ శాఖ పరిధిలోని పెండింగ్ దరఖాస్తులు, భూ సమస్యలు, వివిధ సంక్షమ పథకాలతో సంబంధం ఉన్న వినతులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, సర్వే శాఖల అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా భూభారతి కింద 60 రోజులకు మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. సదాబైనామా దరఖాస్తులు, అసైన్డ్ భూముల సమస్యలు, రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినతులను క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అదేవిధంగా ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రైతు ఆత్మహత్యలు, పిడుగుపాటు మరణాలు, హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించిన నివేదికలను త్వరగా పూర్తిచేసి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పెండింగ్లో ఉన్న కుల ధృవీకరణ పత్రాల జారీ, బాధితుల బ్యాంక్ ఖాతాల వివరాల సేకరణ వంటి అంశాలను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి అంశంపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ యువరాజ్ మర్మాట్, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, ఆర్డీఓ స్రవంతి, సర్వే ల్యాండ్ సహాయ సంచాలకులు ప్రభాకర్, వివిధ మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటరు జాబితాపై అభ్యంతరాలను గడువులోగా పరిష్కరించాలి

**ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**






**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఈ నెల 12న వార్డుల వారీగా ఫోటో ఎలక్ట్రోల్ ఓటరు జాబితాలను ప్రచురించడంతో పాటు, 13న డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. అలాగే 16న తుది పోలింగ్ కేంద్రాల జాబితాతో పాటు, పోలింగ్ కేంద్రాల వారీగా ఫొటో ఓటరు జాబితాలను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. 2025 సంవత్సరానికి సంబంధించిన మూడో సప్లిమెంటరీ ఓటరు జాబితాను నవంబర్ 15న విడుదల చేసినట్లు తెలిపారు. దాని ఆధారంగా జనవరి 1న పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, నిష్పక్షపాతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు కమిషనర్కు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, మున్సిపల్ కమిషనర్ నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుంచే సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**కుభీర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు చిన్ననాటి నుంచే సామాజిక, సాంకేతిక అంశాలతోపాటు ప్రభుత్వ శాఖలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని ఎంపీడీవో సాగర్ రెడ్డి సూచించారు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలం బెల్గాం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు క్షేత్ర పర్యటనలో భాగంగా మండల కేంద్రం కుభీర్లోని ప్రభుత్వ కార్యాలయాల సందర్శన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల, విద్యుత్ సబ్‌స్టేషన్, మార్కెట్ కమిటీ తదితర ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు. ఎంపీడీవో సాగర్ రెడ్డి విద్యార్థులకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలు, ఉద్యోగుల విధులను వివరించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో అవగాహనను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం గంగా సాగర్, పంచాయతీ కార్యదర్శి కమల్ సింగ్, ఉపాధ్యాయులు మహేష్, ప్రవీణ్, సాయికుమార్, ఎస్సై కృష్ణారెడ్డి, పీహెచ్‌సీ వైద్యుడు విజయ్, పశు వైద్యాధికారి విశ్వజిత్ పటేల్, అధికారులు, విద్యార్థులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి తెలిపారు. ఇవాళ మంచిర్యాల జిల్లా పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవోస్‌లో సభ్యత్వం తీసుకున్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుళ్లి పరిష్కరిస్తామన్నారు.





## యువత క్రీడల్లో రాణించాలి

**బెజ్జూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని తలాయి గ్రామపంచాయతీలో 'దండే విట్టల్ యువసేన' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీ బాల్ టోర్నమెంట్‌ను బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల కేవలం వినోదం మాత్రమే కాదని, శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. క్రీడా మైదానం క్రమశిక్షణను నేర్పుతుందని, ఓటమిని అంగీకరించే గుణాన్ని, గెలుపు కోసం పోరాడే పట్టుదలను అలవరుస్తుందని అన్నారు. జట్టుగా ఆడే క్రీడల వల్ల యువతలో నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడమే ఇటువంటి టోర్నమెంట్ల ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో తలాయి గ్రామ సర్పంచ్ సాయికిరణ్, మొగవెల్లి సర్పంచ్ కోడుప శంకర్ విశ్వేశ్వర్, ఆత్రం నీలయ్య, తిరుపతి, గంగారాం, గ్రామ కార్యదర్శి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు లూయిస్ బ్రెయిలీ



**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలకు జిల్లా సంక్షమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్‌లతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. తన చిన్నతనంలోనే చూపును కోల్పోయి 17 సంవత్సరాల వయసులోనే తాను చదివిన పాఠశాలలో ప్రొఫెసర్‌గా నియమించబడ్డాడని తెలిపారు. అంధుల తేలికగా చదివి, రాయగలిగే లిపి తయారు చేయడం కోసం అహర్నిశలు కృషి చేశాడని, చార్లెస్ బార్బియర్ తయారు చేసిన 12 చుక్కలను 6 చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో పేర్చుతూ అక్షరాలు, పదాలు, అంకెలు, సంగీత చిహ్నాలను రూపొందించాడని తెలిపారు. విప్లవాత్మకమైన మార్పుతో 6 చుక్కలతో 250 గుర్తులు రూపొందించాడని, ప్రపంచ వ్యాప్తంగా బ్రెయిలీ లిపి కి గుర్తింపు వచ్చిందని తెలిపారు. దేశంలో బ్రెయిలీ గౌరవార్థం 2 రూపాయల నాణాన్ని అతని బొమ్మతో విడుదల చేసిందని, ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు తమ దేశపు కరెన్సీపై లూయిస్ బ్రెయిలీ బొమ్మను ముద్రించి విడుదల చేసి గౌరవించాయన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రకటన, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఎన్నికల అధికారులకు విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షంచాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఫోటో ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షంచాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా, ఫోటో ఓటర్ జాబితాలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం, పోలింగ్,



కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**రెబ్బెన, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలం గంగాపూర్ జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పీ నితికా పంత్ ఇవాళ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు, భక్తుల రాకపోకల మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు, తాగునీటి వసతులు, వైద్య సేవలు, పారిశుధ్య ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాట్లు చేయాలన్నారు.

## బీజేవైఎం మండల కమిటీ ఎన్నిక

**జన్నారం, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల బిజెపి నూతన కమిటీని బీజేవైఎం మండల అధ్యక్షుడు కందుల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడిగా గొల్ల అక్షయ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శిగా చౌక మహేష్, కార్యదర్శిగా కుదురుపాక రాజు,సోషల్ మీడియా సభ్యుడిగా రాకేష్, కార్యవర్గ సభ్యులుగా వేణు, అనిల్, నరేష్, అనిల్‌లను అధ్యక్షుడు రమేష్ నియమించారు. ఈ సందర్భంగా కందుల రమేష్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో మాకు అప్పజెప్పిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.

# త్రీఫేజ్ విద్యుత్‌కు అనుమతులు మంజూరు చేయాలి

## అటవీశాఖ అధికారులకు వినతి

**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

పరండోలి, ముఖదంగుడా గ్రామపంచాయతీలకు త్రీఫేస్ విద్యుత్ లైన్ వేసేందుకు విద్యుత్ శాఖకు అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా శంకర్ లొద్ది అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసుల ఆరాధ్య దైవమైన కపిలాదేవి పుణ్యక్షేత్రం వద్ద విశ్రాంతి గది నిర్మాణం చేపట్టేందుకు కూడా అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అటవీ శాఖ కార్యాలయ పాలనాధికారి, అసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అజ్మీర్ శ్యామ్ నాయక్‌లను కలిసి



వినతిపత్రం సమర్పించినట్లు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరండోలి సర్పంచ్ రాథోడ్ పుష్పలత చరణ్, ఆలయ పూజారి లచ్చు పటేల్, ఆలయ కమిటీ సభ్యులు, శంకర్ లొద్ది గ్రామస్తులు కాటే మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటల్ పంపిణీ

**కుభీర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**



కుభీర్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో బుధవారం భైంసాలోని ప్రజాట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్‌ను ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పంపిణీ చేశారు. సుమారు 150 మంది విద్యార్థులకు అందించి.. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివి పదో తరగతిలో 100% ఉత్తీర్ణతను సాధించాలని సూచించారు. ప్రజా ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని పేర్కొన్నారు. క్రమశిక్షణతో మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు.




## ఎస్సీ కార్పొరేషన్ స్థలం కబ్జా దారునిపై చర్య తీసుకోవాలి

**బెల్లంపల్లి, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని చౌడేశ్వరి ప్రాంతంలోని ఎస్సీ కార్పొరేషన్ దుకాణ సముదాయాల వెనక ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నంబర్ పొందిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశారు. బుధవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో హన్మంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఎస్సీ కార్పొరేషన్ ఆరు రూముల దుకాణ సముదాయాన్ని నిర్మించినదన్నారు. గత 15 సంవత్సరాల వరకు కూడా కార్పొరేషన్ అధికారులు వేలం పాట నిర్వహించి అర్హులైన నిరుద్యోగులకు కేటాయించే వారని, కానీ ఇప్పుడు దుకాణాలను పట్టించుకోక పోవడంతో శిథిలావస్థకు చేరే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గత సంవత్సరం కూడా అధికారులు వేలం నిర్వహిస్తున్నామని, కొంతమంది అధికార పార్టీ నాయకులకు దుకాణాలు కట్టబెట్టారని ఆరోపించారు. ఇదే అదునుగా భావించిన కొంత మంది కబ్జా దారులు దుకాణ వెనకాల ఉన్న ఖాళీ స్థలాన్ని కబ్జాచేశారన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కాంగ్రెస్ అద్యక్షుడు ఆ వెనకా స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నంబర్ (20345) కూడా పొందారని తెలిపారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుందన్నారు. కబ్జాపై, ఎలాంటి విచారణ చేయకుండా ఇంటి నంబర్ కేటాయించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు తరలి వెళ్లిన నిర్మల్ విద్యార్థులు

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహించే రాష్ట్రస్థాయి సైన్స్ ప్రదర్శనకు నిర్మల్ విద్యార్థులు తరలి వెళ్లారు. డీఈవో భోజన్న సైన్స్ అధికారి వినోద్ ఆధ్వర్యంలో 25 ప్రదర్శనలతో 55 మంది విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయులు వెళ్లినట్టు విద్యాశాఖ అధికారులు తెలిపారు.



# పది తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

10వ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అదనపు కలెక్టర్ జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, టూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులతో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో శత శాతం సాధన 2.0 కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా మండల విద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక రూపొందించాలన్నారు. విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు పర్యవేక్షంచాలని, గైర్హాజరు అయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతిలో ఈ 3 నెలలు కీలక సమయం అని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు ఇంటి వద్ద మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండేలా పేరెంట్స్ కమిటీ సమావేశంలో తల్లిదండ్రుల దృష్టికి తీసుకువచ్చి అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్.ఎ.- 1 పరీక్షలు ఉత్తీర్ణతను బేరీజు వేసుకోవాలని, సబ్జెక్టుల లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు విద్యాబోధన చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఇంగ్లీష్, సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, తరగతిగదులలో ఉపాధ్యాయులు మొబైల్ ఫోన్లు వాడకూడదన్నారు. టెన్త్ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యాశాఖ ప్రణాళికా సమన్వయకర్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వరికొయ్యలు కాల్చితే పర్యావరణానికి హానీ

**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో యాసంగి సీజన్ పనులు ప్రారంభమవుతున్న వేళ రైతన్నలు వానాకాలంలో కోసిన వరి పంట పొలాల్లో కొయ్యలను కాల్చి వేస్తున్నారు. వచ్చే సీజన్ కోసం నేలను సిద్ధం చేస్తున్నారు అన్నదాతలు. వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. జిల్లాలో వరి సాగు చేసే మండలాలలో ఎక్కడ చూసినా పంట పొలాల్లో మాడిన మసి కొయ్యలే కనిపిస్తున్నాయి. కొయ్యలను కాల్చడం ద్వారా వెలువడే పొగతో వాతవరణ కాలుష్యంతో పాటు భూసారం దెబ్బతింటుంది. .పంటలకు అవసరమైన సూక్ష్మపోషకాలు నశిస్తాయి. జిల్లా వ్యాప్తంగా వానాకాలం సీజన్‌లో వరి పంట 56,861 ఎకరాలలో సాగు చేశారు. కొతలు కూడా పూర్తయ్యాయి. పంట కొనుగొళ్ల ప్రక్రియ కొనసాగుతు న్నది. పొలాల్లో మిగిలిన వరి కొయ్యలను దున్నాలంటే సమయం పడుతుం దని, ఖర్చు అవుతుందని చాలా మంది తగలబెడుతున్నారు. ఒక్కసారి అగ్గి రాజేస్తె చాలు గంటలో కాలిపోతుందని భావిస్తున్నారు. దీని వల్ల అధికంగా నష్టాలు వచ్చే అవకాశం ఉందని ఎట్టి పరిస్థితుల్లోనూ వరి కొయ్యలను



తగలబెట్టోదని రైతులకు వ్యవసాయధి కారులు సూచిస్తున్నారు. వరి కొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్ర యోజనం ఉండదని వ్యవసాయాధికారులు చెబుతు న్నారు. కాల్చడం ద్వారా విపరితమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. పంట లకు ఉపయో గపడే సూక్ష్మజీవులు, రైతు మిత్ర పురు గులు, ఖనిజ లవణా లు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం పడుతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. శ్వాస కోస సమస్యలు తలెత్తుతా యి. పర్యా వరణ సమతుల్యం దెబ్బతింటుంది.

### కలియ దున్నడంతో లాభాలు..

వరి కొయ్యలు నేలలో కలియదున్నడం ద్వారా సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం పెరిగే అవకాశం ఉంది. పొలం దున్నే పది రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి. తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫెట్ చల్లాలి. దీంతో భూమి దెబ్బ తినడం నుంచి తప్పించడమే కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచవచ్చు. ఈ పద్ధతి పాటించడం వల్ల నీటి నిల్వ చూసుకునే సామర్థ్యం పెరిగి దిగుబడి అవకాశాలు మెరుగుపడుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.




## మంచినీటి కోసం
# రోడ్డెక్కిన మహిళలు

**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట సంజీవయ్య కాలానికి చెందిన మహిళలు డీవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గత 20 రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయిందని, మున్సిపల్ అధికారులు కార్మికుల సమ్మె సాకుతో నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే మంచినీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సీఎం కప్ క్రీడలను
# విజయవంతం చేద్దాం
## మండల విద్యాధికారి సంధ్యారాణి



**ఖానాపూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

రానున్న సీఎం కప్ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఖానాపూర్ మండల విద్యాధికారి సంధ్యా రాణి అన్నారు. రాష్ట్ర యువజన క్రీడల శాఖ మంత్రిత్వ ఆదేశాల మేరకు బుధవారం చీఫ్ మినిస్టర్ కప్ నిర్వహణ సన్నాహక కార్యక్రమం ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ నెల 9న జరిగే టార్చ్ ర్యాలీకి అందరూ పాల్గొనాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, ఎంపిఓ సిహెచ్ రత్నాకర్ రావు, పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో
# బ్లాక్ మెయిల్ చేస్తున్నారు

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో కొందరు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు రిపోర్టులతో సర్వేల పేరుతో ఆక్రమాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారిని వెంటనే గుర్తించాలని నిర్మల్ ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పత్రికల్లో వచ్చిన వార్తలను తామే రాయించామని ప్రచారం చేసుకుంటూ సామాజిక మాధ్యమాల్లో కొందరిని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని గ్రూప్ సభ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ సంఘ నాయకులు శ్రీధర్ లచ్చన్న రవి భూమయ్య మహేష్ మహేష్ రావు, వాసిన్ చారి, యోగేష్ ఉన్నారు.



# 'వీబీ జీ రామ్‌జీ' బిల్లుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం



**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

మోదీ ప్రభుత్వం తీసుకువచ్చి వీబీ జీ రామ్‌జీ బిల్లుపై తప్పుడు ప్రచారం చేస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పనుల్లో కమీషన్లు రావనే ఉద్దేశంతో ప్రధాని మంత్రి మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీ జీ రామ్‌జీ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందన్నారు. గ్రామీణ పేద ప్రజలకు మరింత ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ప్రధాని ఈ బిల్లును తీసుకు వచ్చారన్నారు. రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు బిల్లుపై అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజల్లో తప్పుడు అపోహలు సృష్టి స్తున్నారని మం డిపడ్డారు. సమావేశంలో బీజేపీ నాయకులు గోలి రాము, వెరబెల్లి రవీంద ర్‌రావు, ముత్తె సత్తన్న, జోగుల శ్రీదేవి, కమలాకర్‌రావు, సతీష్‌రావు, తిరుపతి, వెంకటరమణరావు, రాపర్తి వెంకటేశ్వర్లు, అమిరిశెట్టి రాజ్‌కుమార్, సత్రం రమేష్, రంగ శ్రీశైలం, స్వామిరెడ్డి,

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి**

హరిగోపాల్, రవి, రాజయ్య, మధుకర్, మొగిలి, కృష్ణదేవ రాయలు, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించడమే లక్ష్యం...**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యానభ్యసిస్తున్న పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించాలన్న లక్ష్యంతో ఉచిత డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు రఘునాథ్ ఫౌండేషన్ చైర్మన్ రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. నస్పూర్, సీతారాంపల్లి ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఐదు ల్యాప్ టాప్‌లు, 43 ఇంచుల ఎల్ఈడీ స్క్రీన్, ఇంటర్నెట్ కనెక్షన్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించడానికి ఏర్పాట్లు చేశామ న్నారు. జిల్లా వ్యాప్తంగా 12 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ ల్యాబ్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్యా అందిస్తామ న్నారు. కార్యక్రమాల్లో కమాలాకర్‌రావు, సత్రం రమేష్, సతీష్‌రావు, సదానందం, శ్రీకాంత్, తిరుపతి పాల్గొన్నారు.

# విద్యార్థినిని అభినందించిన జిల్లా ఎస్పీ

**ముథోల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు. బైంసా క్యాంప్ ఆఫీసులో బుధవారం పోలీసు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా బాధితుల నుంచి ఫిర్యాదులు తీసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అనంత బాసర మండలం కిర్గుల్ (బి), గ్రామానికి చెందిన, దిలావర్పూర్ జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముత్యాల మనోరంజని అండర్-17 కబడ్డీ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విషయం తెలుసుకొని విద్యార్థులని అభినందించారు. భవిష్యత్తు



లో జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షంచారు. కష్టపడి సాధన చేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యమవుతుందని విద్యార్థినికి ప్రోత్సాహం అందించారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచడం ద్వారా సమాజానికి మంచి ఆదర్శంగా నిలవాలని సూచించారు.




# రోడ్డు ప్రమాదాలపై అవగాహన


**ఉట్నూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మండల లీగల్ సర్వీసెస్ అథరిటీ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో రోడ్డు భద్రత కార్యాచరణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానెల్ అడ్వకేట్ జమీర్ ఖాన్ రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన జాగ్రత్తలపై పలువురికి అవగాహన కల్పించారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు బాపురెడ్డి జనరల్ సెక్రటరీ జైవంత్ రావు, న్యాయవాదులు రామారావు పెందూరు ప్రభాకర్, శ్రీనివాస్, వసంత్, అశోక్ రాజు విశాల్, వినోద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు ముస్తాబైన
# కేతేశ్వర్ కంకాలమ్మ దేవాలయం

**జన్నారం, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల కేంద్రంలోని ఈర్లగుట్టపై స్వయంభు వెలసిన శ్రీ కేతేశ్వర కంకాలమ్మ ఆలయంలో ఈనెల 11 జరిగే మహా జాతరకు ఆలయ కమిటీ సభ్యులు దేవాలయాన్ని ముస్తాబు చేశారు ప్రతి సంవత్సరం లాగానె జాతరను ఎలాంటి ఆటంకాలు లేకుండా అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



# మున్సిపాలిటీ ఓటరు జాబితాపై అభ్యంతరాల ఫిర్యాదులను పరిష్కరించాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

మున్సిపాలిటీ ఓటర్ జాబితాల పై వచ్చిన అభ్యంతరాలను ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతోపాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని వివరించారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని అన్నారు. జిల్లాల వారీగా ఓటరు జాబితాల పై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షంచారు. అభ్యంతరాల ఫిర్యాదులను క్షత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలన్నారు. 2025 సంవత్సరం సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15 న విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1న విడుదల చేశామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఓటర్ జాబితా పై వచ్చిన అభ్యంతరాల ఫిర్యాదులను చర్చించారు. ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.








## నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**ముథోల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని డీఆర్వో ఎన్.శంకర్ హెచ్చరించారు. భైంసా పట్టణంలోని పలు జనరల్ స్టోర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైనా మాంజా వల్ల పక్షలతో పాటు వాహనదారులకు కూడా తీవ్ర ప్రమాదాలు పొంచి ఉన్నాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని షాపు యజమానులకు స్పష్టం చేశారు.

## అథ్లెటిక్స్ పోటీలకు కలెక్టర్, ఎస్పీలకు ఆహ్వానం



**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో 18న ప్రారంభంకానున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల వాతావరణం అప్పుడే మొదలైంది. ఇవాళ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లను అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరారు.



# ఆకార్ ఆశా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత శస్త్ర చికిత్సలు

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లా ప్రజలు ఆకార్ ఆశా హాస్పిటల్ (కూకట్పల్లి, హైదరాబాద్) ద్వారా అందిస్తున్న ఉచిత పునర్నిర్మాణ శస్త్ర చికిత్స సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో ఆకార్ ఆశా హాస్పిటల్‌కు చెందిన వైద్యులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలసి, తమ హాస్పిటల్‌లో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవల వివరాలను తెలియజేశారు. అనంతరం ఉచిత శస్త్ర చికిత్సలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆకార్ ఆశా హాస్పిటల్ వారు పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలను పూర్తిగా ఉచితంగా నిర్వహించడంతో పాటు, చికిత్స పొందే వారికి ఉచిత భోజనం, ఉచిత వసతి సదుపాయాలు కూడా కల్పిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన బాధితులు వినియోగించుకోవాలని కోరారు.



# నేర నివేదికతోనే నేరస్థులకు శిక్ష

## జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏపీ రహీం



**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

పకడ్బందీగా నేర నివేదిక (ఛార్జ్ షీటు) తయారు చేసినప్పుడే నేరస్థులకు శిక్షలు పడతాయని, లేదంటే వారు తప్పించుకునే అవకాశం ఉంటుందని జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏపీ రహీం పేర్కొన్నారు. జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక టీటీడీసీలో అటవీ శాఖ సిబ్బందికి 'కోర్టు కేసులు-నిందితులపై ఛార్జ్ షీటు తయారు చేసే విధానం, నేరస్థులకు శిక్షలు పెంచటం' అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదిలాబాద్ డబ్ల్యూపీఎస్ ఇన్స్పెక్టర్ ప్రేంకుమార్ అటవీ నేరాలకు పాల్పడే నిందితులపై నేర నివేదికల తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాక్ష్యలను ఎలా సేకరించాలి. వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అటవీ అధికారులు పలు సూచనలు చేశారు. అవగాహన సదస్సులో ఆదిలాబాద్, ఉట్నూర్ ఎడ్డీఓలు చిన్నబూస రెడ్డి, అరవింద్, ఎఫ్ ఆర్ఓలు గులాబ్ సింగ్, సంతోష్, పుండలిక్, గణేష్, ప్రణయ్, ఎస్సై బాకీ, ఏఎస్సై జైపాల్, డిప్యూటీ ఎస్ఆర్ఎలు, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బీఓలు, సిబ్బంది. పాల్గొన్నారు.



## మహిళల భద్రతకు పోలీసుల మొదటి ప్రాధాన్యత

### తాంసి పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బంది విశ్రాంతి గది ప్రారంభం

### రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలి

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**తాంసి, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మహిళల భద్రత రక్షణ చర్యలు జిల్లా పోలీసు యంత్రాంగం మొదటి ప్రాధాన్యతను కేటాయిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం తాంసి పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసు సిబ్బంది నిత్యవసర పనుల నిమిత్తం ప్రత్యేకంగా నూతన గదిని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా వేద మంత్రోచరణల నడుమ ప్రత్యేకంగా మహిళా కానిస్టేబుల్ మరియు మహిళా హోంగార్డుచే రిబ్బన్ కట్ చేపించి నూతన గదిని ప్రారంభించారు. మహిళల భద్రత కోసం జిల్లాలో నూతనంగా మహిళ పోలీసు సిబ్బందిచే పెట్రోలింగ్ కార్యక్రమాలను త్వరలో ప్రారంభించనున్నట్లు మహిళల రక్షణకై షీ టీం 24 గంటలు అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలను చేపడుతున్నట్టు తెలిపారు. మహిళలు చిన్నారుల భద్రతకై షీ టీం ఆధ్వర్యంలో పోలీసు అక్క మరియు ఆపరేషన్ జ్వాల ప్రారంభించి చిన్నారులకు కరాటేలో శిక్షణ అందించడం జరిగిందని. మహిళల పట్ల జరుగు నేరాలపై పాఠశాలలు కళాశాలలు గ్రామ గ్రామాల మహిళలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా తాంసి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించి రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు చేయాలని, ఎలాంటి పెండెన్సీ లేకుండా బాధితుల సమస్యల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ సిబ్బందిని కేటాయించి సమస్యల పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసులు దర్యాప్తును పూర్తి చేసి కోర్టులలో చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ ఫణిదర్, తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ శ్యామల్, హెూంగార్డు రేఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వికేంద్రీకృత ప్రజావాణిని మరింత బలోపేతం చేయాలి



**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో అమలవుతున్న వికేంద్రీకృత ప్రజావాణి కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల జిల్లా స్థాయి అధికారులు, రిసోర్స్ పర్సన్లు, పౌర సమాజ సభ్యులతో కలిసి గత సంవత్సరంలో సాధించిన పురోగతిని కలెక్టర్ సమీక్షంచారు. వికేంద్రీకృత ప్రజావాణిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, జవాబుదారీతనం పెంచేందుకు, పౌరులకు మరింత చేరువ కావడానికి అవసరమైన మార్పులపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. భవిష్యత్తులో కలెక్టరేట్ ప్రజావాణి, మండల ప్రజావాణి, వికేంద్రీకృత ప్రజావాణి ప్రక్రియలను ఏకీకృతం చేయాలని, అలాగే మండల ప్రజావాణి ప్రక్రియను డిజిటలైజ్ చేసి వ్యవస్థీకరించాలని నిర్ణయించారు. పెన్షన్లు, గృహజ్యోతి, భూమి వారసత్వం, కిసాన్ వంటి రాష్ట్ర స్థాయి మార్గదర్శకాలు ఉన్న ఫిర్యాదులను ఇకపై ప్రతి సోమవారం నిర్వహించే మండల ప్రజావాణిలో దాఖలు చేయవచ్చని, దరఖాస్తు చేసిన పౌరులకు వినతి పత్రం పొందే హక్కు ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కొత్త ప్రజావాణి విధానం జనవరి 19 నుండి ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించాలని సూచించారు. రాష్ట్రానికి ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగానికి నమూనాగా ఆదిలాబాద్ జిల్లా నిలవాలంటే ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నాగోబా జాతరలో 108 సేవలు

**ఉట్నూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
కేస్లాపూర్ నాగోబా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వైద్యం అందించేందుకు 108 అంబులెన్స్ సేవలను సిద్ధం చేసినట్లు జిల్లా మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. ఉట్నూర్ 108 కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జాతర ప్రాంగణంలో ప్రత్యేక అంబులెన్స్‌లను అందుబాటులో ఉండాలి అని అన్నారు.

## వాలీబాల్ క్రీడలు ప్రారంభం

**బెజ్జూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలం తలాయి గ్రామంలో ఎమ్మెల్సీ దండే విట్టల్ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలను స్థానిక సర్పంచ్ సాయి కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుమూల తలై గ్రామంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మొగవెల్లి సర్పంచ్ కొడుప. శంకర్, కార్యదర్శి పోషన్న,, బెజ్జూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్, కన్వీనర్ విశ్వేశ్వర్, నాయకులు కుమ్మరి తిరుపతి, నీలయ్య, గంగారం, జున్నుగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**నేరడిగొండ, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
జాతీయ రోడ్డు భద్రతా మాసం- 2026లో భాగంగా బుధవారం రోల్మామడ టోల్ ప్లాజాలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కామారెడ్డి, కన్సల్టెంట్ ప్రతినిధులు, ప్రాజెక్ట్ మేనేజర్ పాల్గొన్నారు. ఫ్లెక్స్ బ్యానర్ల ప్రదర్శన, భద్రతా శంకువుల పంపిణీ, కరపత్రాల పంపిణీ, వాహనాలపై రిఫ్లెక్షన్ స్టిక్కర్లు అతికించడం, డ్రైవర్లు వేగ పరిమితులను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా, అనధికార పార్కింగ్ చేయకుండా సురక్ష్మ తమైన దూరాన్ని పాటించాలని సూచించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**ముథోల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
లోకేశ్వరం మండలంలోని పంచగుడి బ్రిడ్జి సమీపంలో బుధవారం గుర్తుతెలియని కుళ్లిన శవం లభించినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. మృతుని వయస్సు దాదాపు 45 సంవత్సరాల మధ్య ఉంటుందని మృతుని వివరాల కోసం విచారణ జరుపుతు న్నట్లు తెలిపారు. నాలుగైదు రోజుల క్రితం మరణించినట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభించిన జిల్లా అధికారి

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మినీ స్టేడియంలో పోటీలను జిల్లా క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. దవివిధ స్కూల నుండి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఏజ్ కేటగిరీలో 8 10 14 20 సంవత్సరాల వయసు గల క్రీడాకారులు పాల్గొన్ని, రన్నింగ్ త్రో క్రీడలు నిర్వహించారు. టిజిపేట అధ్యక్షులు నరాల సత్తయ్య, కార్యదర్శి వన్నెల భూమన్న, ఎస్జీఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, అన్నపూర్ణ అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి సామల్, ఆర్గనైజర్ గిరి సాయికుమార్ ప్రమో టద్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంకర రోడ్డుపై ప్రయాణం అయోమయం



**నార్నూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం మారేగావ్ నుంచి కొలమ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు కంకర తేలి అడుగుఅడుగున గుంతల మయంగా మారింది. హీరాపూర్, పర్సవాడ, తోయాగూడా, కొలామ, బుద్ధ గూడా గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులతో పాటు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై కంకర తేలి ఉండడంతో వాహనాలు మరమ్మతులకు గురి అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే ప్రయాణం నరకంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని వాపోతున్నారు. వాహనాలు జారిపడి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపిక



**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
నల్గొండలో ఇటీవల జరిగిన జూనియర్ బాలుర రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు జాడే అచల్ కుమార్, జుమీడే రవివర్మలు ఎంపికైనట్లు ఉమ్మడి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె శ్యాంసుందర్ రావు, కనపర్తి రమేష్ లు తెలిపారు. మంచిర్యాల పట్టణానికి చెందిన అచల్ కుమార్, కోటపల్లి మండలానికి చెందిన రవివర్మ లు నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయి బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్ పోటీల్లో జట్టుకు ప్రాతినిధ్య వహించి జిల్లా జట్టు గెలుపులో భాగమయ్యారు. వారి క్రీడా నైపుణ్యాన్ని, ప్రతిభను గమనించిన రాష్ట్ర సెలక్షన్ కమిటీ జాతీయస్థాయి జట్టుకు ఎంపిక చేయడం జిల్లాకు గర్వకారణం అని పేర్కొన్నారు. వీరు ఈ నెల 10 నుంచి 15 వరకు ఢిల్లీలోని ప్రీతంపురలో జరుగనున్న జాతీయ స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీ లకు ఎంపికైన అచల్ కుమార్, రవివర్మలతో పాటు కోచ్ లు అరవింద్ సునార్కర్, దుర్గం రాజలింగులను మంచిర్యాలలో జిల్లా అధ్యక్షులు గోనే శ్యామ్ సుందర్ రావు, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్, కోశాధికారి అలుగువెల్లి రమేష్ రెడ్డిలు మిఠాయిలు తినిపించి అభినందించారు. వీరికి శిక్షణ ఇచ్చిన అభినందించారు. జాతీయ స్థాయికి జిల్లా క్రీడాకా రులు ఎంపిక కావడం పట్ల ఒలింపిక్ కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, మంచిర్యాల జిల్లా డివైఎస్ఓ హనుమంత రెడ్డి, పిడిలు రోజా వరకుమారి, గోపాల్, గాజుల శ్రీనివాస్, ఫ్రాన్సిస్ అభినందనలు తెలిపారు.



## సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయండి

### జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి

**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో త్వరలో ప్రారంభమయ్యే సీఎం కప్ పోటీలను అందరూ విజయవంతం చేయాలని జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో కబడ్డీ హాలులో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల ముందస్తు సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో ఆయా క్రీడాంశాల్లో విద్యార్థుల పేర్లు నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరేది పార్ధసారథి, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, జిల్లా బీసీ, మైనారిటీ సంక్షమ అధికారులు రాజలింగు, కలీం, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై అభ్యంతరాలు అందించాలి

**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వార్డుల వారిగా ఓటరు జాబితాపై ఈనెల 9వ తేదీలోగా అభ్యంతరాలు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల ప్రదేశాల విషయంలో అభ్యంతరాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అవక తవకలకు అవకాశం లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూతు స్థాయి ఏజెంట్లు సహకరించాలన్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల కమిషనర్లు గజానన్, రాజేందర్, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### ఎంపీడీవో శేఖర్

**నేరడిగొండ, జనవరి 7 (ప్రభాత సమాచారం)**
స్థానిక సర్పంచ్ ఎన్నికలలో మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన గ్రామ పంచాయతీలలో ఎన్నికైన సర్పంచ్‌లు మొత్తం 32 గ్రామల నూతన సర్పంచ్‌లను ఎంపీడీవో శేఖర్, వివిధ శాఖల అధికారులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేఖర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన సర్పంచ్ లు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామాల అభివృ ద్ధిలో సర్పంచ్‌లు కీలకమని, అలాగే నూతన గ్రామపంచాయతీ భవనాల కొరకు 8 దరఖాస్తులు వచ్చాయని యాపల్ గూడ, కుమారి, వాగ్దారి, తేజపూర్,కిష్టాపూర్, తదితర గ్రామాల నుండి దరఖాస్తులు వచ్చాయని వాటిని పై అధికా రులకు పంపించడం జరిగిందని అలాగే మిగతా గ్రామాల వారు స్థలాలు ఉన్నట్లయితే సంప్రదించాలని అలాగే గ్రామాలలో ఇందిరమ్మ గృహ నిర్మాణాలలో వచ్చిన లబ్ధిదారులకు అవగాహన కల్పించి గృహాలు నిర్మించే విధంగా చూడాలని బిల్లులు పూర్తయిన వారం రోజులలో వస్తున్నా యని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంత్, పశు వైద్యాధికారి రాథోడ్ జీవన్, అంగన్వాడి సూపర్వైజర్ మంజుల, ఆర్ డబ్ల్యూ ఏఈ సతీష్, పంచాయతీరాజ్ ఏఈ దినేష్, పాల్గొన్నారు.

# కాపీ చేయడానికి రాలేదు

స్టార్ హీరోయిన్ తాప్సీ పన్ను తనదైన శైలితో సినీ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోల సరసన నటించి ప్రేక్షకులను మెప్పించిన తాప్సీ వరుస విజయాలతో ఇండస్ట్రీని షేక్ చేసింది. కెరీర్ పీక్స్‌లో ఉండగానే తన ప్రియుడిని పెళ్లి చేసుకుని పర్సనల్ లైఫ్‌లో ఫుల్ బిజీ అయిపోయింది. ఈక్రమంలోనే అవకాశాలు కాస్త తగ్గడంతో.. అడపా దడపా చిత్రాల్లో నటిస్తోంది. తాప్సీ చివరిగా 2021లో విడుదలైన 'హసీన్ దిల్ రుబా' చిత్రంలో కనిపించింది. ఆ తర్వాత నుంచి సినిమాలకు దూరంగా ఉంటూ పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ నిత్యం వార్తల్లో నిలుస్తోంది. తాజాగా, ఇండస్ట్రీలోకి వచ్చి 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తాప్సీ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. "నా పని భవిష్యత్ తరాలకు ఒక గుర్తింపుగా నిలవాలనే బాధ్యత నాపై ఉంది. అందుకే నేను చేసే ప్రతి పనికి నా జీవితంలోని ప్రతి దశలోనూ బాధ్యత వహించగలగాలి. ఎవరినీ కాపీ చేయడానికి నేను ఈ రంగంలోకి రాలేదు. అలా అయితే నా ప్రయాణమంతా కాపీ చేయడానికే సరిపోతుంది" అని ఆమె స్పష్టం చేసింది. ప్రతి వ్యక్తికీ ప్రత్యేకమైన గళం, వ్యక్తిత్వం ఉంటాయని, అందుకే తనదైన ప్రత్యేకతను కనుగొనడమే శాశ్వతమైన ముద్ర వేసే మార్గమని తాప్సీ అభిప్రాయపడింది. కెరీర్ ప్రారంభంలో దక్షిణాదిలో సంప్రదాయ కమర్షియల్ సినిమాలనే ఎంచుకున్నానని, అయితే ఆ ఆశించిన సక్సెస్ రాలేదని.. ఆ మార్గం తనకు సరిపోదని గ్రహించానని చెప్పింది. వరుస పరాజయాలు, బాధాకర అనుభవాలు ఎదురైనా వాటి నుంచే పాఠాలు నేర్చుకుని తన ఆలోచనను మార్చుకున్నానని తాప్సీ వెల్లడించింది.



# పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ నుంచి సర్‌ప్రైజ్ వీడియో..!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పేరు వినిపిస్తే చాలు, అభిమానుల్లో ఒక ప్రత్యేక ఉత్సాహం మొదలవుతుంది. సినిమాల్లోనే కాదు, ఆయన ఆలోచనలు, ప్లానింగ్ కూడా ఎప్పుడూ కొత్తగా ఉంటాయి. తాజాగా పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ నుంచి విడుదలైన ఒక స్పెషల్ కాన్సెప్ట్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా వచ్చిన ఈ వీడియో ఫ్యాన్స్‌కు పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఈ వీడియో పూర్తిగా మార్షల్ ఆర్ట్స్, జపనీస్ సంస్కృతి నేపథ్యంతో రూపొందింది. వీడియో ప్రారంభంలో ఎర్రటి సూర్యుడు, జపనీస్ అక్షరాలు, పవర్‌ఫుల్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కనిపిస్తాయి. చివర్లో కటానా కత్తిని ఒరలో పెట్టే వ్యక్తి, "PK" అక్షరాలు ఉన్న టీషర్ట్ ధరించి కనిపించడం అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. ఆ వ్యక్తి పవన్ కళ్యాణ్ కావచ్చనే ఊహాగానాలు మొదలయ్యాయి. ముఖ్యంగా వీడియో చివర్లో పవన్ కళ్యాణ్ గాల్లోకి ఎగిరి కిక్ ఇస్తున్న పాత స్టిల్‌ను చూపించడం ఫ్యాన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పించింది. ఈ సీన్ చూసిన తర్వాత, పవన్ కళ్యాణ్ తన బ్యానర్‌లో ఒక భారీ మార్షల్ ఆర్ట్స్ ప్రాజెక్ట్‌ను ప్లాన్ చేస్తున్నారా? లేక ఇది కేవలం బ్యానర్ రీ లాంచ్ కోసం చేసిన వీడియోనా? అనే సందేహాలు మొదలయ్యాయి. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. గతేడాది 'OG' సినిమాలో గ్యాంగ్‌స్టర్ పాత్రతో పవన్ కళ్యాణ్ బాక్సాఫీస్‌ను షేక్ చేశారు. ఇప్పుడు మళ్లీ మార్షల్ ఆర్ట్స్ వైపు ఆయన దృష్టి పెట్టడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వీడియో చూస్తే పవన్ కళ్యాణ్ చాలా నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్‌తో ముందుకు వెళ్తున్నారని అర్థమవుతోంది. ఇది సినిమా, వెబ్ సిరీస్ లేదా డాక్యుమెంటరీనా? అనే విషయం త్వరలోనే బయటకు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్నా, సినిమా రంగానికి పూర్తిగా దూరం కాలేదు. ఒకవైపు 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను 2026 సమ్మర్ రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నారు. అలాగే రామ్ తాళ్లూరి నిర్మాతగా, సురేందర్ రెడ్డి దర్శకత్వంలో మరో సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మరోవైపు తన బ్యానర్ ద్వారా ఇలాంటి కొత్త క్రియేటివ్ ప్రయత్నాలకు శ్రీకారం చుట్టడం విశేషం. పవన్ కళ్యాణ్ తన కెరీర్ ప్రారంభం నుంచే మార్షల్ ఆర్ట్స్‌పై ప్రత్యేక ఆసక్తి చూపారు. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ఆయన, 'తమ్ముడు', 'బద్రి', 'జానీ' వంటి సినిమాల్లో తన స్కిల్స్‌తో అప్పట్లో యువతను విపరీతంగా ఆకట్టుకున్నారు. కొత్త ఫైట్ సీన్స్‌ను స్వయంగా డిజైన్ చేసుకోవడం కూడా ఆయన ప్రత్యేకత. ఈ వీడియో మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కేంద్రం గురించా? లేక పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణంపై స్ఫూర్తినిచ్చే సిరీస్ గురించా? అన్నది ఇప్పుడు పెద్ద చర్చగా మారింది. ఏది ఏమైనా, ఈ వీడియోతో పవన్ కళ్యాణ్ మరోసారి తన అభిమానులను ఉత్కంఠలోకి నెట్టారు. అసలు నిజం త్వరలోనే వెల్లడయ్యే అవకాశముంది.

# ఆయన కోసమే ఈ నిర్ణయం తీసుకున్నా



డాన్సింగ్ క్వీన్ శ్రీలీల 'పరాశక్తి' మూవీతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో శివకార్తికేయన్ సరసన రొమాన్స్ చేయనుంది. ఇది ఆయన కెరీర్‌లో 25వ సినిమాగా రాబోతుండటంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సుధా కొంగర దర్శకత్వంలో రాబోతుండగా.. రవి మోహన్, అథర్వ మురళి ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా సంక్రాంతి కానుకగా.. జనవరి 10న థియేటర్స్‌లో విడుదల కాబోతుంది. ఈక్రమంలో.. ప్రమోషన్స్ జోరు పెంచిన శ్రీలీల ఓ ఇంటర్వ్యూలో భాగంగా షాకింగ్ కామెంట్స్ చేసింది. "ఐటమ్ సాంగ్ చేయడం నాకు ఇష్టం లేదు. కానీ కేవలం అల్లు అర్జున్ 'పుష్ప-2' కోసం మాత్రమే నేను ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాను. నేను హీరోయిన్‌గా చేస సినిమాలలో డ్యాన్స్ చేయడానికి ఇష్టపడతాను. కానీ ఐటమ్ సాంగ్స్ చేయడానికి కాదు. నాకు అలాంటివి చేయడం అస్సలు నచ్చదు.. కానీ పుష్పలో డ్యాన్స్ చేయాలనే నా నిర్ణయం సరైనదే అని నిరూపించుకున్నా అనే అనుకుంటున్నా. ఎందుకంటే దాని వల్ల నాకు ఊహించనంత గుర్తింపు లభించింది. నేను నటించిన 'పరాశక్తి'లో రత్నమాల వంటి తేలికపాటి డ్యాన్స్ స్టెప్స్ ఉన్నాయి కానీ స్పెషల్ సాంగ్ లేదు" అని చెప్పింది. కాగా.. శ్రీలీల 'పుష్ప-2'లో చేసిన 'కిస్సిక్' సాంగ్ ఎంత పాపులర్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న శ్రీలీలకు అది గోల్డెన్ ఆఫర్ అని చెప్పొచ్చు ఈ సినిమా తర్వాత అమ్మడుకి ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ వచ్చింది. అంతేకాకుండా సినీ కెరీర్ పరంగా కూడా కలిసొచ్చింది. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అనే తేడా లేకుండా వరుస అవకాశాలు అందు కుంటోంది.

# 'మా ఇంటి బంగారం' మళ్లీ వచ్చింది



స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. ప్రధానంగా వెబ్ సిరీస్‌లపై ఎక్కువ ఫోకస్ పెట్టిన ఆమె, 'ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి ప్రాజెక్ట్‌లతో తన పరిధిని బాలీవుడ్, ఓటీటీ వరకూ విస్తరించింది. ఇదే సమయంలో తన వ్యక్తిగత జీవితంలోనూ కొత్త చాప్టర్ ప్రారంభించి, ప్రొడ్యూసర్‌గా కూడా అడుగులు వేసింది. తెలుగులో ఇటీవల 'శుభం' సినిమాలో చిన్న క్యామియోతో ప్రేక్షకులను పలకరించిన సమంత నుంచి, పూర్తి స్థాయి సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ నిరీక్షణకు తెర దించుతూ, సమంత నటిస్తున్న క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'మా ఇంటి బంగారం' ఇప్పుడు మళ్లీ వార్తల్లోకి వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను చాలా కాలం క్రితమే ప్రారంభించారు. కానీ కొన్ని కారణాల వల్ల ప్రాజెక్ట్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఇటీవల దర్శకురాలు నందిని రెడ్డితో కలిసి ఈ సినిమాను మళ్లీ పట్టాలెక్కించగా, ఇప్పుడు సమంత నుంచి అధికారికంగా సాలిడ్ అప్డేట్ వచ్చింది. తాజాగా విడుదలైన మాస్ పోస్టర్‌తో పాటు, ఈ సినిమా టీజర్ ను జనవరి 9న విడుదల చేయనున్నట్లు సమంత స్వయంగా ప్రకటించింది. ఈ పోస్టర్‌లో సమంత పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌లో కనిపించడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఇప్పటివరకు ఆమె చేసిన పాత్రలకు భిన్నంగా, ఈ చిత్రంలో పూర్తిగా క్రైమ్ యాక్షన్ నేపథ్యంలోని పాత్రలో కనిపించనున్నట్లు స్పష్టమవుతోంది. ఈ సినిమాకు కథను సమంత మాజీ భర్త, ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరు అందించడం విశేషం. అలాగే ఈ ప్రాజెక్ట్‌ను సమంత స్వయంగా తన బ్యానర్‌లో నిర్మించడంతో, 'మా ఇంటి బంగారం' ఆమెకు ఎంతో ప్రత్యేకమైన చిత్రంగా మారింది. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండటంతో, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. నందిని రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు కంటెంట్ పరంగా కూడా బలంగా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. సమంత కెరీర్‌లో ఇది మరో కీలకమైన మలుపుగా మారే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి, వెబ్ సిరీస్‌లతో గ్లోబల్ రీచ్ సాధించిన సమంత, ఇప్పుడు మళ్లీ తెలుగులో ఒక పవర్‌ఫుల్ థియేట్రికల్ ప్రాజెక్ట్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. జనవరి 9న విడుదలయ్యే టీజర్‌తో ఈ సినిమాపై పూర్తి క్లారిటీ వచ్చే అవకాశముంది.

# ఓటీటీలోకి ఏలియన్ కామెడీ చిత్రం..




తమిళ స్టార్ హీరో శివకార్తికేయన్ అభిమానులకు ఇది శుభవార్త. ఆయన నటించిన ప్రయోగాత్మక ఏలియన్ కామెడీ చిత్రం 'అయలాన్' తెలుగులో ఎట్టకేలకు ఓటీటీలోకి రానుంది. ఇప్పటివరకు థియేటర్లలోనూ, ఓటీటీలోనూ తెలుగు వెర్షన్ విడుదల కాకపోవడంతో ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు ఇది నిజంగా శుభవార్తే. శివకార్తికేయన్, రకుల్ ప్రీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'అయలాన్' చిత్రం 2024 సంక్రాంతికి తమిళంలో విడుదలైంది. అప్పట్లోనే తెలుగు వెర్షన్‌ను కూడా థియేటర్లలో విడుదల చేయాలని యోచించారు. జనవరి 26న తెలుగు విడుదల ఉంటుందని ప్రకటించడంతో పాటు, హైదరాబాద్‌లో శివకార్తికేయన్ ప్రమోషన్స్ కూడా నిర్వహించారు. కానీ అనివార్య కారణాల వల్ల బిగ్‌స్క్రీన్ విడుదల నిలిచిపోయింది. అనంతరం తమిళ వెర్షన్‌ను సన్ నెక్స్ట్ ఓటీటీలో స్ట్రీమింగ్‌కు తీసుకువచ్చారు. అయితే తెలుగు డబ్బింగ్‌పై అప్పట్లో ఎలాంటి సమాచారం వెలువడలేదు. ఈ నేపథ్యంలో గత నెల డిసెంబరులో తెలుగు వెర్షన్‌ను జీ తెలుగులో ప్రసారం చేయడం ద్వారా తొలిసారిగా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. తాజాగా ఓటీటీ విషయంలోనూ స్పష్టత వచ్చింది. అయలాన్ తెలుగు డబ్బింగ్ వెర్షన్ జనవరి 7 నుంచి 'ఆహా' ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కథ విషయానికి వస్తే.. ఒక ప్రత్యేక మిషన్‌లో భాగంగా భూమ్మీదకు వచ్చిన ఒక గ్రహాంతరవాసి అనుకోకుండా హీరోను కలుస్తుంది. కొన్ని రోజుల్లోనే ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడుతుంది. ఆ ఏలియన్‌కు హీరో 'టాటూ' అని పేరు పెడతాడు. అయితే కొన్ని పరిణామాల కారణంగా టాటూ దుష్టుల చేతుల్లో చిక్కుకుంటుంది. దానిని కాపాడేందుకు హీరో చేసే ప్రయత్నాలే మిగతా కథ. ఏలియన్ భూమ్మీదకు రావడానికి కారణమేమిటి? హీరో దానిని ఎలా కాపాడాడు? అన్నదే ముగింపు. ఏలియన్ పాత్రకు హీరో సిద్ధార్థ్ వాయిస్ ఓవర్ అందించారు.

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రయత్నం ఫలించింది. రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఇచ్చిన మాటను నిలుపుకున్నారు. రెండు నెలల క్రితం మార్లవాయి గ్రామాన్ని సందర్శించి అక్కడే బస చేసి గ్రామంలోని ఆదివాసీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మార్లవాయిని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకొంటానని మాటిచ్చిన మంత్రి తన మాటను నిలబెట్టుకొన్నారు. గిరిజన వారసత్వ పరిరక్షణ కోసం రూ. 91 లక్షలు మంజూరు చేశారు.** మంజూరు పత్రాలను బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేకత కలిగిన మార్లవాయి గ్రామం పర్యాటక శోభను సంతరించుకోబోతుంది. నిజాం పాలకులతో సాయుధ పోరాటం చేసిన కొమ్రంభీం వీరమరణం తరువాత నిజాం ప్రభుత్వం గిరిజనుల స్థితిగతులపై లోతుగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని లండన్‌కు చెందిన మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హేమండార్ఫ్‌ను జిల్లాకు పంపించింది. జిల్లాకు వచ్చిన డార్ఫ్ దంపతులు మార్లవాయి గ్రామంలోనే స్థిర నివాసం ఏర్పాటు చేసుకోని ఇక్కడ నెలకొని ఉన్న పరిస్థితులపై అధ్యనం చేసారు. మార్లవాయి గ్రామాన్ని చైతన్య కేంద్రంగా మార్చారు. అడవి బిడ్డలకు అక్షరాలు నేర్పించేందుకు బడిని ఏర్పాటు చేసి, వారి కష్టాసుఖాల్లో భాగస్వాములయ్యారు. అడవి బిడ్డల గుండెల్లో వారు గూడు కట్టుకున్నారు.

# మార్లవాయికి.. పర్యాటక శోభ..!





- ఫలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రయత్నం
- గిరిజన వారసత్వ పరిరక్షణ కోసం రూ. 91లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం
- ఎమ్మెల్యేకు మంజూరు ఉత్తర్వులు అందజేసిన మంత్రి జూపల్లి
- మార్లవాయిని సందర్శించి ఇచ్చిన మామీని నిలబెట్టుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు
- మంత్రి జూపల్లి కృష్ణా రావుకు కృతజ్ఞులు తెలిపిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రయత్నం ఫలించింది. రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపెల్లి కృష్ణా రావు ఇచ్చిన మాటను నిలుపుకొన్నారు. రెండు నెలల క్రితం మార్లవాయిగ్రామాన్ని సందర్శించి అక్కడే బస చేసి గ్రామ ఆదివాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని మార్లవాయిని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దెందుకు చర్యలు తీసుకొంటానని మాటిచ్చిన మంత్రి తన మాటను నిలబెట్టుకొన్నారు. గిరిజన వారసత్వ పరిరక్షణ కోసం రూ. 91 లక్షలు మంజూరు చేసారు. మంజూరు పత్రాలను బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్‌కు అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేకత కలిగి ఉన్న మార్లవాయి గ్రామం పర్యాటక శోభను సంతరించుకోబోతుంది. నిజాం పాలకులతో సాయుధ పోరాటం చేసిన కొమ్రం భీం వీరమరణం తరువాత నిజాం ప్రభుత్వం గిరిజనుల స్థితిగతులపై లోతుగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని లండన్ కు చెందిన ప్రముఖ మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హేమండార్ఫ్ ను జిల్లాకు పంపించింది. జిల్లాకు వచ్చిన డార్ఫ్ దంపతులు మార్లవాయి గ్రామం లోనే స్థిర నివాసం ఏర్పాటు చేసుకోని ఇక్కడ నెలకొని ఉన్న పరిస్థితులపై అధ్యనం చేసారు. మార్లవాయి గ్రామాన్ని చైతన్య కేంద్రం గా మార్చారు. అడవి బిడ్డలకు అక్షరాలు నేర్పించేందుకు బడిని ఏర్పాటు చేసారు. వారి కష్టాసుఖాల్లో భాగస్వాములు అయ్యారు.అడవి బిడ్డల గుండెల్లో గూడు కట్టుకొన్నారు. ఆరాధ్య దైవమయ్యారు. అయన ఇచ్చిన నివేదిక అడవి బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపింది. డార్ఫ్ దంపతులు తిరుగాడిన ఈ గోండు గూడెం చరిత్రకేక్కింది. రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపును పొందింది. ఈ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ రాష్ట్ర మంత్రి జూపెల్లి కృష్ణా రావు ను గత నవంబర్ లో మార్లవాయికి తీసుకొచ్చారు. రాత్రి బస చేయించారు.ఇక్కడి పరిస్థితులను ఆయనకు వివరించారు. మంత్రి గ్రామస్థులతో మాట్లాడారు. మార్లవాయిని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. మాట నిలబెట్టుకొన్నారు. రూ. 91 లక్షలు మంజూరు చేసారు. ఇట్టి నిధులతో మార్లవాయిలో ప్రొఫెసర్ హేమండార్ఫ్ దంపతుల స్మృతి వనాన్ని ఏర్పాటు చేసేందుకు రూ. 50లక్షలు, ట్రైబల్ దర్బార్ భవనానికి రూ. 30లక్షలు, ప్రొఫెసర్ హేమండార్ఫ్, ఆయన సతీమణి బెట్టి ఏలిజబెత్ కాంస్య విగ్రహాల ఏర్పాటుకు రూ. 11లక్షలు కేటాయించి ఉత్తర్వులు జారీ చేసారు. దీంతో మార్లవాయికి పర్యాటక శోభ సంతరించుకొనుంది.మార్లవాయి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన మంత్రి జూపల్లి కృష్ణా రావుకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.

**ఖానాపూర్ నియోజకవర్గంలోని మార్లవాయి గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 91.20 లక్షలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం తెలిపారు. గత ప్రభుత్వ హయంలో నిర్లక్ష్యనికి గురైన గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యేలా కృషి చేశారని పేర్కొన్నారు. ఈ నిధులతో గ్రామంలో దశాబ్దాలుగా నివసించిన ఆస్ట్రియన్ ఆంథ్రోపాలజిస్ట్ ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్, భార్య బెట్టీ ఎలిజబెత్ ఆదివాసీల అభివృద్ధికి చేసిన కృషిని గుర్తుంచేందుకు వారి కాంస్య విగ్రహాల ప్రతిష్ఠాపన, స్మృతి వనం ఏర్పాటుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారన్నారు.**



# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**చెన్నూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుధవారం పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీ పార్టీ నుండి మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బత్తుల సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ రాజేష్ తో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామనీ, 50 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ లో నూతనంగా 850 మెగా వాట్ల ప్లాంట్ కు భూమి పూజ చేసుకున్నామనీ, నేను ఎమ్మెల్యే అయ్యాక సింగరేణిలో 80 శాతం స్థానికులకే ఉద్యోగాలు



వచ్చేలా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుర్మ రాజమల్ల గౌడ్, మాజీ కోటపల్లి మండల పిఏసిఏ అధ్యక్షుడు గొడిసెల బాపు రెడ్డి, కోటపల్లి మండల పార్టి అధ్యక్షుడు మహేష్ ప్రసాద్ తివారి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా మార్గం అభినందనీయం

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

ధర్మ పరిరక్షణకు సేవా మార్గం ఎంచుకోవడం అభినందనీయమని నిర్మల్‌కు చెందిన దేవ్ బాయ్ హాస్పిటల్ వైద్యులు చంద్రిక అవినాష్ అన్నారు. నిర్మల్ పట్టణం నుండి శబరిమలైలో సేవ అన్నదాన కార్యక్ర మాలకు సామగ్రి పంపుతున్న వాహనాన్ని ప్రారంభించారు. శబరిమలైకు వెళ్లే భక్తులకు ఇక్కడ భక్తులు అన్నదానం ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చిన్నయ్య అయ్యప్ప భక్తులు ఉన్నారు.











# గోదారమ్మకు మెస్రం వంశీయుల పూజలు

- హస్తినా మడుగులో పవిత్ర గంగాజలం సేకరణ!
- 14న ఇంద్రాదేవి వద్దకు మెస్రం వంశీయులు
- 18న మహాపూజతో నాగోబా జాతర ప్రారంభం



**జన్నారం, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో కొలువైన నాగోబా దేవాలయం మరికొద్ది రోజుల్లో భక్తులతో రద్దీగా మారనుంది. 18న నాగోబాకు మహాపూజ చేసిన అనంతరం జాతర ప్రారంభం కానుంది. పుష్యమాసంలో ప్రతియేటా నాగోబాకు నిర్వహించే మహాపూజ కోసం మెస్రం వంశీయులు సిద్ధమయ్యారు. పూర్వం నుండి కొనసాగిస్తున్న ఆచారం ప్రకారం నెలవంక చూసిన అనంతరం వారం రోజులపాటు ఎడ్లబండిలో నాగోబా జాతర గురించి ప్రచారం నిర్వహించారు. సిరికొండలో పుట్ట తయారి కోసం మహిళలకు కావల్సిన నీటి కుండల కోసం ఆర్డర్ చేశారు.

**నవధాన్యాలతో వంటలు చేసి ఇంద్రాదేవికి నైవేద్యం...**

తెల్లని దుస్తులు ధరించి కాలినడనకన చేపట్టిన మెస్రం వంశీయుల పాదయాత్ర రహదారిలో చెట్టు గుట్టల మధ్యలో నడుస్తు ఒక వరుస క్రమంలో చీమల ధారలా కనిపిస్తుంది. దారిలో చూసే వారందరినీ ఎంతో ఆకట్టుకుంటుంది. పవిత్ర గంగాజలంతో బయలుదేరిన పాదయాత్ర కుటుంబ సమేతంగా ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లికి చేరుకొని ఇంద్రాదేవి ఆలయంలో నవ ధాన్యాలతో వంటకాలు చేసి నైవేద్యం సమర్పించి ఇంద్రాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం అదేరోజు కేస్లాపూర్‌లోని మర్రిచెట్ల వద్దకు చేరుకుంటారు. అర్థరాత్రి పవిత్ర గంగా జలంతో నాగోబాను అభిషేకించి మహాపూజ చేయనున్నారు. మహాపూజ అనంతరం జాతర ప్రారంభం కానుంది.

**హస్తినా మడుగులో పవిత్ర గంగాజలం సేకరణ...**

సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో ఘనంగా జరుపుకునే నాగోబా దేవుడి అభిషేకానికి అవసరమైన పవిత్ర గంగా జలంతో మెస్రం వంశీయులు తిరుగు పయాణమయ్యారు. నాగోబా జాతర మహా పూజలో భాగంగా నాగోబా అభిషేకానికి అవసరమయ్యే పవిత్ర గంగా జలం కోసం డిసెంబర్ 31న కేస్లాపూర్‌లోని మురడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామ శివారులోని గోదావరి నదిలో గంగా జలం సేకరించుటకు మెస్రం వంశీయులు మహా పాదయాత్రగా బయలుదేరారు. కేస్లాపూర్ నుంచి గోదావరి నది కోసం చేపట్టిన పాదయాత్రలో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాల మీదుగా 205 కిలోమీటర్ల కాలినడకన బుధవారం ఉదయం గోదావరికి చేరుకున్నారు. గోదావరి నదిలో ప్రత్యేక స్నానాలు ఆచరించారు. అనంతరం మెస్రం వంశీయులు పాదయాత్రలో తమ వెంట తీసుకువెళ్లిన గోధుమ పిండి, బెల్లం, పెసర పప్పుతో నది ఒడ్డునే గంగానీళ్లతో ప్రత్యేకంగా తయారు చేసిన అప్పాలను గంగా దేవికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం మెస్రం వంశీయుల కటోడ మెస్రం హనుమంతరావు, కోసు రావు, ప్రధాన్ మెస్రం దాదేరావు గోదావరిలోని హస్తినా మడుగులోకి దిగి కలశంలో పవిత్ర గంగా జలాన్ని సేకరించారు. గోదావరి నుంచి సేకరించిన పవిత్ర గంగా జలానికి ప్రత్యేక పూజలు చేసి, కేస్లాపూర్‌కు తిరుగు పయాణమయ్యారు. జన్నారం మండలం నుంచి తిరుగు ప్రయాణంలో కుమ్రంభీం జిల్లా సిర్పూర్ (యు) మండలంలోని పిట్టగూడకు గురువారం ఉదయం చేరుకుంటారు. పిట్టగూడా నుంచి జైనూర్ మండలం గౌరీ గ్రామానికి గురువారం సాయంత్రం వరకు చేరుకుంటారు.

---

# పీవీటీజీలపై ఇంత నిర్లక్ష్యమా..?

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు జ్యోతి

**సాత్నాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

సాత్నాల మండలం దుబ్బగూడ కొలం పీవీటీజీ ఆది వాసీల సమస్యలు పరిష్కరించాలని గత 5రోజులుగా దీక్షలు చేస్తుంటే అధికారులు, ప్రజా ప్రతిని ధులు ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కొలం ఆది వాసీలు చేపట్టిన దీక్షలకు మద్దతు ప్రకటించారు. ఆదివాసీ మహిళా ఊరి కోసం భూమి దానం చేస్తే అధికారులు సన్మానం చేయాల్సింది పోయి కేసులతో ఇబ్బంది పెట్ట డం ఏంటని మండిపడ్డారు. రిజర్వ్ ఫారెస్ట్‌లో కూడా ఇండ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని అటవీ హక్కుల చట్టం చెబుతుంటే ఆపడం దుర్మార్గమన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇండ్లు నిర్మాణం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సచిన్, పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి లంకా రాఘువులు, పార్టీ నేతలు కొట్నాక్ సక్కు, రామన్న, గంగారాం, ఆశన్న, అరిఫా, జంగు, భూదాత లేతుబాయి, రామారావు ముతా పాల్గొన్నారు.




---

# మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**ఆసిఫాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏరాపట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని అన్నారు. హైదరాబాద్ నుంచి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి బుధవారం వీసీ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, సబ్ కలెక్టర్‌లు, మున్సిపల్ కమిషనర్లతో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, నామినేషన్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఇందులో భాగంగా ఎన్నికల అధికారుల విదులు, కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షంచాలన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులు, కాగజ్‌నగరలో 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించి అభ్యంతరాలు స్వీకరిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా, ఫొటో ఓటరు జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసంమైన చర్యలు తీసుకుంటున్నామని, మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్, అధికారులు యశ్వంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

---



# భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేయాలి

**రెబ్బెన, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో జరుగనున్న జాతర మహొత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని బుధవారం బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో గల కార్యనిర్వహక అధికారి కార్యాలయంలో జాతర మహొత్సవ నిర్వహణపై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి జిల్లా ఎస్పీ నితికా పంత్, అదనపు ఎస్పీ చిత్తరంజన్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, దేవాలయ శాఖ అధికారులతో కలిసి పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరిగే జాతర మహొత్సవాన్ని విజయవంతం చేయాలని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తులు సులభంగా దర్శనం చేసుకునేందుకు వరుస క్రమంలోవెళ్లేలా బారికేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. జాతరకు ప్రముఖులు వచ్చే అవకాశం ఉందని, జాతరకు వచ్చే వాహనాలు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పార్కింగ్ స్థలం, దుకాణ సముదాయాలు క్రమ పద్ధతిలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. జాతరలో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని, భక్తులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రెబ్బెన నుంచి గంగాపూర్ వరకు రహదారిపై దుమ్ము లేవకుండా ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. జాతరలో విద్యుత్ కోత లేకుండా విద్యుత్ శాఖాధికారులు పర్యవేక్షంచాలని తెలిపారు. జాతరలో తాత్కాలిక మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యప్రకాష్, ఎంపీడీవో శంకరమ్మ పాల్గొన్నారు.

---

# ఎయిర్ రైఫిల్ షూటింగ్ బ్రాంజ్‌మెడల్

**ఖానాపూర్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బావాపూర్(కే) గ్రామానికి చెందిన పుప్పాల స్వాతి క్రీడారంగంలో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతోంది. గ్రామానికి చెందిన రైతు పుప్పాల రాజేశ్వర్, హేమలత దంపతుల కుమార్తె అయిన స్వాతి కరీంనగర్‌లోని నిగమా కళాశాలలో బీపీఈడీ పూర్తి చేసింది. గత నెల 27, 28 తేదీల్లో తమిళనాడు లో జరిగిన 25 మీటర్ల ఎయిర్ రైఫిల్ బెంచ్‌రెస్ట్ షూటింగ్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బ్రాంజ్‌మెడల్ సాధించింది. చిన్ననాటి నుంచి చదువుతో పాటు క్రీడారంగంలో ఆసక్తి ఉన్న స్వాతి జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. ఉద్యోగం కోసం ప్రిపరేషన్ అవుతూనే కరీంనగర్‌లోని ఢిల్లీ జూనియర్ కాలేజ్‌అండ్ డిఫెన్స్ అకాడమిలో శిక్షణ సైతం అందిస్తోంది.









# పోష్ చట్టంపై అవగాహన ఉండాలి

- మహిళల సంక్షేమం కోసమే పోష్ చట్టం..
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్ మెంట్ (పోష్)- 2013 చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ప్రతినిధులు కవిత, శివ కీర్తి లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులతో పోష్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారంపై తెలుసుకోవాలని, మహిళల సంక్షమం కొరకు ఈ చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. జిల్లాలో స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు తాము పని చేసే ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఈ కమిటీలను సంప్రదించవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో స్థానిక ఫిర్యాదుల కమిటీ కొనసాగుతుందని, కనీసం 10 మంది పని చేసే జిల్లా శాఖ కార్యాలయాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేసి జిల్లా సంక్షమ శాఖ కార్యాలయానికి వివరాలు తెలియజేసినట్లయితే ఆన్‌లైన్ షీ బాక్స్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటివరకు 47 అంతర్గత ఫిర్యాదుల కమిటీలు కొనసాగుతున్నాయని తెలిపారు. అసంఘటిత రంగాలలో పని చేస్తున్న మహిళలు ఫిర్యాదు కొరకు స్థానిక కమిటీని సంప్రదించవచ్చని, ఈ కమిటీలలో ఫిర్యాదు చేసిన 90 రోజులలో విచారించిన తరువాత 10 రోజులలో ఫిర్యాదు నివేదికను సంబంధిత జిల్లా అధికారికి సమర్పించడం జరుగుతుందని, నివేదిక అందిన 6 నెలల సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులో తుది తీర్పు సంతృప్తికరంగా లేనట్లయితే అప్పీలు కొరకు ట్రిబ్యునల్/ న్యాయస్థానాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. లైంగిక వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పని ప్రదేశాలను మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఫిర్యాదులు చేసినట్లయితే సదరు ఫిర్యాదుదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. సంఘటన జరిగిన 3 నెలల వ్యవధిలోగా ఫిర్యాదు చేయాలని, మహిళల సంక్షమం కోసం హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 181 ఏర్పాటు చేయడం జరిగిందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం పోష్ చట్టంకు సంబంధిత గోడ ప్రతులను కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోయా కొనుగోలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- రైతుల సమస్యలపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు..!
- సమస్యలను పట్టించుకోని స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే
- బంద్ విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న



**ఆదిలాబాద్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

రైతు సమస్యల ముందు ఎలాంటి పదవులు ముఖ్యం కాదని, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ జిల్లా రైతుల పక్షన అసెంబ్లీలో నిరసన చేయాల్సింది పోయి పదవులను అనుభవించడం సిగ్గుచేటని మంత్రి జోగు రామన్న మండిపడ్డారు. జిల్లాలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆదిలాబాద్ బంద్ విజయవంతమైందన్నారు. బంద్‌కు మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడర్స్ ప్రతినిధులకు, వ్యాపార వాణిజ్య సంస్థల వారికి, చిరు వ్యాపారస్తులకు సైతం ప్రత్యేక అభినందనలు తెలిపారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి రామన్న మాట్లాడారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి బంద్ ను విజయవంతం చేసినప్పటికిని, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, కాంగ్రెస్ నాయకులకు మాత్రం కనువిప్పు కలగడం లేదన్నారు. ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడంలో కనీస బాధ్యతను చూపలేక స్థానిక నాయకులు విఫలమయ్యారన్నారు. స్థానిక ఎమ్మెల్యే అనాలోచిత మాటలు రైతుల ఆత్మహత్యలకు కారణమయ్యాయని ఆరోపించారు. రంగు మారిన పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కనీసం ఇప్పటి వరకు పంట బీమా అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతుబంధు, యూరియా కొరత, కపాస్ కిసాన్ యాప్, రైతుల పాలిట శాపంగా మారుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని కనీస బాధ్యతగా వ్యవహరిస్తూ పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో నాయకులు అజయ్, యాసం నర్సింగ రావు, ప్రహ్లాద్, బుట్టి శివ, పరమేశ్వర్, కుమార్ రాజు, దమ్మ పాల్, కొండ గణేష్, నవాతే శ్రీనివాస్, సంజయ్, షాదుల్లా, వెంకట్ రెడ్డి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## పార్టీలకతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వండి

**ముథోల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

రెండు సంవత్సరాల తర్వాత గ్రామపం చాయతీల్లో పాలకవర్గాలు కొలువు తీరాయని సర్పంచులుగా ఎన్నికైన వారు పార్టీలకతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ కలెక్టర్ రాకేష్ అన్నారు. బుధవారం లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇటీవల ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డిఎల్‌పిఓ లక్ష్మణ్, మండల ప్రత్యేక అధికారి రాజనర్సయ్య, ఎంపీఈఓ సోల్మన్ రాజ్, తహసిల్దార్ భోజన్న, ఎంఈఓ చంద్రకాంత్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు భుజంగరావు, ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## అటవీ ప్రాంత ప్రజలందరికీ
# సదుపాయాలు కల్పించాలి
### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో జిల్లా స్థాయి అటవీ కమిటీ (డిఎల్‌సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని చెప్పారు. మెరుగైన వసతుల కల్పన ద్వారా అటవీ ప్రాంత ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందని అభిప్రాయపడ్డారు. మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా జిల్లా కేంద్రానికి, మండలానికి కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. అభివృద్ధి పనులకు సంబంధించి తమ పరిధిలో ఉన్న అటవీ అధికారులు శాఖాపరమైన అనుమతులు వీలైనంత త్వరగా ఇవ్వాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ, పివిటిజి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అడ్డంకులను తొలగించాలని అన్నారు. అవసరమైతే రెవెన్యూ, అటవీ అధికారులు సంయుక్తంగా క్షత్రస్థాయి సర్వే చేపట్టాలని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఆర్వోఎఫ్ఆర్ సమస్యలు ఉంటే వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఆర్. సుదర్శన్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, రెవెన్యూ, ఇంజనీరింగ్,విద్యుత్ శాఖల అధికారులు, తహసిల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.